# వాగ్దానాలు

దేవుని వాక్యంలో మొత్తం 1,260 వాగ్దానాలున్నాయి. దేవుని వాగ్దానాలు ఎన్నటికీ మారవు. వాటిని ప్రతి పేజీలో సంతకం చేసిన బ్యాంకు చెక్కు పుస్తకంతో పోల్చవచ్చు. దానిని వాడుకోవడమనేది పూర్తిగా మన మీదనే ఆధారపడి ఉంటుంది.

## దేవుని వాగ్దానాలకు గల షరతులు

### 1. ఆజ్ఞలను అనుసరించాలి

నీవు నీ దేవుడైన యెహోవా ఆజ్ఞలను ననుసరించి ఆయన మార్గములలో నడుచుకొనిన యెడల యెహోవా నీకు ప్రమాలను చేసియున్న ట్లు నిన్ను స్థాపించును" (ద్వితీ. 28:9)

### 2. ధృడ విశ్వాసం

"ఆయన వాగ్దానము చేసిన దానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి". రోమా 4:21

విశ్వాసము చేతను, ఓర్పు చేతను వాగ్దానములను స్వతంత్రించుకొను వారిని. హెబ్రీ 6:12

### 3. సహనంతో కపెట్టడం

ఆ మాట నమ్మి ఓర్పుతో సహించు వాగ్దానము ఫలము పొందెను. హెబ్రీ 6:15

### 4. దేవుని చిత్తమును చేయుట

"మీరు దేవుని చిత్తమును నెరవేర్చినవారై, వాగ్దానము పొందు నిమిత్తము". హీబ్రీ 11:30